ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 31.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉజ్బెకిస్థాన్ లో పర్యటన విజయవంతంగా ముగించుకుని SCO సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కిర్గిజ్ తాన్ రాజధాని బిష్ కెక్ చేరుకున్నారు.

2. 2026-27 ఆర్థిక సంవత్సరంలో మన దేశంలో ఆర్థిక పెరుగుదల వేగం కొనసాగి, 7 శాతం వృద్ధి రేటు నమోదు కావచ్చని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ చెప్పారు.

3. నేపాల్ ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 794కి పెరిగింది. వివిధ ప్రాజెక్టులలో చిక్కుకున్న వారిని కాపాడే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

4. మహిళల ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి మ్యాచ్ లో భారత్ థాయిలాండ్ ని 94 పరుగుల తేడాతో ఓడించింది.

---------------------------

**PM – KYRGYZSTAN**

రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న కిర్గిజ్ రాజధాని బిష్కేక్‌కు చేరుకున్నారు. కిర్గిజ్‌స్థాన్‌లో ఈవేళ, రేపు జరగనున్న 26వ షాంఘై సహకార సంస్థ (SCO) శిఖరాగ్ర సన్నాహక సమావేశాల్లో ప్రధానమంత్రి పాల్గొననున్నారు. రేపు జరగనున్న ప్రభుత్వాధినేతల సదస్సుకు ఆయన హాజరవుతారు. విమానాశ్రయంలో ఆయనకు కేబినెట్ మంత్రుల మండలి చైర్మన్ కసమాలియెవ్ అడిల్బెక్ అలెషోవిచ్ ఘన స్వాగతం పలికారు. ప్రధానమంత్రికి స్వాగతం పలుకుతూ సాంప్రదాయ కిర్గిజ్ నృత్య ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు 26వ ఎస్సీఓ (SCO) శిఖరాగ్ర సన్నాహక

సమావేశం కోసం మోదీ కిర్గి స్థాన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సదస్సు సందర్భంగా పలువురు ఎస్సీఓ నేతలను కూడా ఆయన కలవనున్నారు. శనివారం నాడు తన పర్యటనకు బౌయలుదేరే ముందు ఒక ప్రకటన చేస్తూ.. "భద్రత, అనుసంధానత, అవకాశాల" ఆధారంగా ఈ ప్రాంతం కోసం భారతదేశ దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తాను ఎదురుచూస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం లేని ప్రాంతం కోసం భారత్ ఎస్సీఓ సభ్య దేశాలతో కలిసి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

**S/B – PM MODI**

ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 6వ ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలోనూ పాల్గొననున్నారు. ఈ పర్యటన మధ్య ఆసియాలో భారతదేశ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలపరుస్తుందని, ఈ ప్రాంతంతో నాగరికతా సంబంధాలను మరింత లోతుగా మలుస్తుందని, శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ఉమ్మడి ప్రయత్నాలను ముందుకు నడిపిస్తుందని ఆయన అన్నారు.

**S/B – PM MODI**

"ఎస్‌సీఓ 25 సంవత్సరాలు, స్థిరమైన శాంతి, అభివృద్ధి, శ్రేయస్సు వైపు కలిసి ప్రయాణం " అనేది ఈ శిఖరాగ్ర సన్నాహక సమావేశం ప్రధాన ఇతివృత్తం. ఉగ్రవాద నిరోధక చర్యలు, ప్రాంతీయ స్థిరత్వం, సరిహద్దు ముప్పులపై సమన్వయం ఈ సదస్సు ప్రాధాన్యతాంశాలలో ఉన్నాయి. రేపు జరగనున్న అధినేతల సెషన్‌లో 'బిష్కెక్ డిక్లరేషన్' ఇతర శిఖరాగ్ర పత్రాలు ఖరారయ్యే అవకాశం ఉంది.

**NSD**

------------------------

**PM UZBEKISTAN-OUTCOME**

**అంతకు ముందు** ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్‌తో చర్చల అనంతరం నిన్న విజయవంతంగా తన రెండు రోజుల అధికారిక పర్యటనను ముగించారు. ఇరు దేశాల నాయకులు భారత్-ఉజ్బెకిస్తాన్ సంబంధాలను 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచేందుకు అంగీకరించారు. ఈ పర్యటనలో 11 ఒప్పందాలపై సంతకాలు చేయడంతోనే క్రిటికల్ మినరల్స్,

యురేనియం, వాణిజ్యం, రక్షణ, డిజిటల్ చెల్లింపులు, విద్య, హిందీ, సంస్కృతం. క్రీడలు, వారసత్వ పరిరక్షణ మొదలైన అన్ని రంగాలలో ఈ రెండు రోజుల పర్యటన భారత్-ఉజ్బెకిస్తాన్ సంబంధాలకు ఒక విస్తృతమైన, సమగ్రమైన చట్రాన్ని అందించింది. సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడం, ఐదు బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం, దీర్ఘకాలిక ఇంధన సహకారం, రాష్ట్ర నగర స్థాయిలలో పరస్పర భాగస్వామ్యం.. ఉజ్బెకిస్తాన్‌తో విస్తృత మధ్య ఆసియా ప్రాంతంతో భారతదేశ సంబంధాలకు సరికొత్త ఊపునిస్తాయని భావిస్తున్నారు.

**NSD**

------------------------

**INDIA-7 PER CENT GROWTH IN FY27**

అమెరికా పర్యటనలో ఉన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చికాగోలో ప్రవాస భారతీయులనుద్దేశించి మాట్లాడుతూ, కోవిడ్-19 మహమ్మారి తర్వాత నమోదవుతున్న ఆర్థిక వృద్ధి ఊపును కొనసాగిస్తూ, భారత్ 2026-27 ఆర్థిక సంవత్సరంలో 7 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఆర్థిక వృద్ధి రేటును సాధించే అవకాశం ఉందని చెప్పారు. అమెరికా-ఇరాన్ సంఘర్షణ హార్ముజ్ జలసంధి మూసివేత కారణంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, సప్లయ్ చైన్ ల అంతరాయాలు ఏర్పడినప్పటికీ భారత్ తన వృద్ధి జోరును కొనసాగించగలదని ఆమె తెలిపారు. మధ్యప్రాచ్య సంక్షోభం కారణంగా హార్ముజ్ జలసంధిలో ఏర్పడిన అంతరాయం ప్రారంభంలో ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు ఎరువుల వంటి కీలక వస్తువుల సరఫరాపై ప్రభావం చూపినప్పటికీ, దేశం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరఫరాను విజయవంతంగా నిర్వహించిందని ఆమె పేర్కొన్నారు.

**NSD**

------------------------

**NEPAL FLOOD**

బుధవారం సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా త్రిశూల్-3ఏ ప్రాజెక్టుతో సహా జలవిద్యుత్ ప్రాజెక్టుల టన్నెళ్లలో చిక్కుకున్న వందలాది మందిని రక్షించేందుకు నేపాల్ తీవ్ర ప్రయత్నాలు

చేస్తోంది. భారత్, చైనాలకు చెందిన నిపుణులతో కూడిన రెస్క్యూ బృందాలు లోపల ఉన్నవారితో సంప్రదింపులు జరిపేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు టన్నెల్ లోపల నుండి ఎలాంటి స్పందన రాలేదు. గల్లైన 2,500 మందిలో వందలాది మంది నేపాల్ జలవిద్యుత్ ప్రాజెక్టుల ఉద్యోగులేనని భావిస్తున్నారు. బుధవారం నాటి ఈ విపత్తులో నేపాల్‌లో ఇప్పటివరకు కనీసం 794 మంది మరణించగా, 2,500 మందికి పైగా గల్లై ఉన్నారు. మరోవైపు టిబెట్‌లో అధికారిక మృతుల సంఖ్య 16కి చేరగా, 546 మంది గల్లైనట్లు సమాచారం. ప్రాణాలతో బయటపడిన వారిని వెతికేందుకు రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. గల్లైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతుండగా, నేపాల్‌లోని ఎనిమిది ప్రభావిత జిల్లాల నుండి మృతదేహాలను వెలికితీశారు. త్రిశూలి నదిలో వచ్చిన కొత్త వరద కారణంగా మధ్య నేపాల్‌లో ఒక వంతెన కొట్టుకుపోయింది. ఈ వంతెన కూలిపోవడంతో గండకి రూరల్ మునిసిపాలిటీ 7, 8 వార్డుల ప్రజలు పృథ్వీ హైవేకి రాకపోకలు కోల్పోయారు.

**NSD**

-------------------------

**NIFT**

న్యూఢిల్లీలో ఈరోజు జరగనున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ సంయుక్త స్నాతకోత్సవం 2026 (కంబైండ్ కన్వొకేషన్)కు రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 18 నిఫ్ట్ క్యాంపస్‌ల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ డిగ్రీలను స్వీకరించడానికి వారి విద్యా ప్రయాణ ముగింపును ఘనంగా జరుపుకోవడానికి ఈ వేడుకలో ఒకచోట చేరనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వస్త్ర శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కూడా పాల్గొననున్నారు.

**NSD**

-------------------------

**CHHATTISGARH;EXPLOSIVES SEIZED**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలు భారీ విజయం సాధించాయి. దట్టమైన బెలపోచా-గోమ్‌పడ్ అటవీ ప్రాంతంలో వ్యూహాత్మక నక్సల్ డంప్‌ను భగ్నం చేసిన భద్రతా

బలగాలు, భారీ మొత్తంలో తీవ్రత కలిగిన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. ఇటీవల లొంగిపోయిన మాజీ నక్సల్స్ ఇచ్చిన కచ్చితమైన సమాచారం మేరకు సుక్మా జిల్లా ఫోర్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (DRG), బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి.

**NSD**

**------------------------**

**US-IRAN-HORMUZ**

హార్ముజ్ జలసంధి వద్ద ఇరాన్ రాకెట్ లాంచర్లపై అమెరికా సైన్యం దాడి చేసిందని ఒక అమెరికా అధికారి తెలిపారు. గత నెల రోజుల్లో అమెరికా సైనిక చర్య చేపట్టడం ఇదే మొదటిసారి. హార్ముజ్ జలసంధిలోని లారక్ ద్వీపం సమీపంలో పేలుడు శబ్దాలు వినిపించినట్లు ఇరాన్‌లోని సెమీ-అధికార వార్తా సంస్థలు వెల్లడించాయి. నేడు లారక్ ద్వీపంపై అమెరికా జరిపిన దాడిలో పలువురు ఇరాన్ యోధులు, పౌరులు మరణించారని, మరికొందరు గాయపడ్డారని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించాయి. దీనికి తగిన సమాధానం ఇస్తామని, బాధ్యులను శిక్షిస్తామని హెచ్చరించాయి.

**NSD**

**------------------------**

**CID ARRESTS-JSSC CGL EXAM**

జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైండ్ గ్రాడ్యుయేట్ లెవెల్ (JSSC CGL) పరీక్షా అక్రమాల కేసుకు సంబంధించి జార్ఖండ్ పోలీసుల క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (CID) ఒక వ్యక్తి అదుపులోకి తీసుకుంది. సీఐడీ తెలిపిన వివరాల ప్రకారం, అదుపులోకి తీసుకున్న నిందితుడిని గిరిధి జిల్లాకు చెందిన దివంగత ప్రదీప్ కుమార్ కుమారుడు సమీర్ కుమార్‌గా గుర్తించారు.

**NSD**

**------------------------**

**ICC CRICKET SRI LANKA**

శ్రీలంక క్రికెట్ బోర్డు పరిపాలనలో ప్రభుత్వ జోక్యం కారణంగా, 2027లో జరగాల్సిన ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ టోర్నమెంట్ నిర్వహణ హక్కులను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ICC) శ్రీలంక నుండి తొలగించింది. ఒక నివేదిక ప్రకారం, ఆతిథ్య దేశంతో సహా ఆరు జట్లతో జరగాల్సిన మహిళల టోర్నమెంట్ తొలి ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న ఈ నిర్ణయం టోర్నమెంట్‌లో శ్రీలంక భాగస్వామ్యంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

**NSD**

**------------------------**

**WOMEN'S CRICKET**

మహిళల టీ20 ఆసియా కప్ 2026 ప్రారంభ మ్యాచ్‌లో దుబాయ్‌లో నిన్న రాత్రి జరిగిన థాయిలాండ్‌పై 94 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసిన భారత్, ఆ తర్వాత థాయిలాండ్‌ను 15.3 ఓవర్లలో కేవలం 65 పరుగులకే కుప్పకూల్చింది. తదుపరి మ్యాచ్ పాకిస్థాన్ తో జరుగుతుంది.

**NSD**

**------------------------**

**PM – KYRGYZSTAN:** Prime Minister Narendra Modi arrived in Bishkek yesterday on a two-day visit to Kyrgyzstan. Mr Modi will attend 26th Shanghai Cooperation Organisation (SCO) Summit being held in Kyrgyzstan, today and tomorrow. Prime Minister Modi will attend heads-of-state session tomorrow. He was received at the airport by Kasymaliev Adylbek Aleshovich, chairman of the Cabinet of Ministers. A traditional Kyrgyz dance performance was also organised to welcome him. Mr Modi is visiting Kyrgyzstan at the invitation of President Sadyr Zhaparov for the 26th SCO Summit. PM Modi is also expected to meet several SCO leaders on the sidelines of the summit. In his departure statement on Saturday, Mr Modi said he is looking forward to advancing India’s vision for the region, based on “security, connectivity and opportunity". He also said India will work with SCO members towards a region free from “terrorism, separatism and extremism". Mr Modi will also attend the opening ceremony of the 6th World Nomad Games. He said the visit will strengthen India’s strategic

partnerships in Central Asia, deepen its civilisational connect with the region and advance the shared pursuit of peace, stability and prosperity. The summit theme is “25 Years of the SCO: Together Towards Sustainable Peace, Development and Prosperity. The summit’s priorities include counter-terrorism, regional stability and coordination on cross-border threats. The Bishkek Declaration and other summit texts are expected to be finalised during heads-of-state session tomorrow.

**PM UZBEKISTAN-OUTCOME:** Prime Minister Narendra Modi concluded a successful two-day State Visit to Tashkent, Uzbekistan, yesterday following talks with President Shavkat Mirziyoyev to deepen bilateral ties. Both leaders agreed to elevate India-Uzbekistan relations to a Comprehensive Strategic Partnership. ***The outcomes of the visit extend well beyond the signing of 11 agreements. From critical minerals and uranium to trade, defence, digital payments and education; from Hindi and Sanskrit to sports and heritage conservation, the two-day visit has given a broad and comprehensive framework to the India-Uzbekistan relationship. The elevation of ties to a Comprehensive Strategic Partnership, coupled with the five-billion-dollar trade target, long-term energy cooperation and greater engagement at the state and city levels, is expected to provide fresh momentum to India's engagement with Uzbekistan and the wider Central Asian region.***

**INDIA-7 PER CENT GROWTH IN FY27:** Finance Minister Nirmala Sitharaman said that India is likely to sustain an economic growth rate of 7 per cent or more in the financial year 2026-27, continuing the momentum recorded in the years since the Covid-19 pandemic. Addressing the Indian diaspora in Chicago during her US visit, she said that India was likely to maintain its growth momentum despite geopolitical uncertainties and supply-chain disruptions following the US-Iran conflict and the closure of the Strait of Hormuz. She said that the disruption in the Strait of Hormuz due to the Middle East conflict initially affected supplies of key commodities such as crude, petroleum products and fertilisers to India, but the country managed to reroute supplies.

**NEPAL FLOOD:** Nepal has intensified efforts to free hundreds of people trapped inside tunnels at hydropower projects, including the Trishuli-3A site, following Wednesday's flash floods. Rescuers including experts from India and China have been attempting to make contact but have so far received no response from inside the tunnel. Hundreds of the 2,500 people reported missing are believed to be employees of Nepal's hydropower projects. Wednesday's disaster has killed at least 794 people and more than 2,500 people are missing in Nepal. In Tibet, the official death toll is 16, with 546 reported to be missing, while rescuers are struggling to find survivors. Bodies have been recovered from all eight affected districts of Nepal as rescuers race against time to search for those missing and rescue those stranded. A suspension bridge in central Nepal was swept away today due to a fresh flood in the Trishuli River. The bridge connected Ghyalchowk of Gandaki Rural Municipality-8 in Gorkha district of Gandaki province with Charaudi along the Prithvi Highway. The flood, which lasted for around three hours, swept away the bridge at around 11.30 AM. With the flood washing away the bridge, residents of Gandaki Rural Municipality 7 and 8 have lost their access to the Prithvi Highway. Before this, the devastating flash floods on August 26 had swept away a bridge at Dhawadighat, a little distance downstream from Kathmandu. Locals had been using the Ghyalchowk-Charaudi Bridge as an alternative to the Dhawadighat Bridge.

**NIFT**

President Droupadi Murmu will grace the National Institute of Fashion Technology (NIFT) Combined Convocation 2026 in New Delhi today. Graduating students from 18 NIFT campuses across the country will come together to celebrate the conferment of their degrees and mark the culmination of their academic journey. Union Minister of Textiles Giriraj Singh will also be present on the occasion.

**CHHATTISGARH;EXPLOSIVES SEIZED:** In Chhattisgarh, security forces achieved a breakthrough in Sukma, after busting a strategic Naxal dump in the dense Belpocha-Gompad forest region and seizing a massive cache of high-intensity explosives, local police confirmed. The joint operation, executed by the Sukma District Force, District Reserve Guard (DRG), and

Bastar Fighters, was launched following specific actionable intelligence provided by recently surrendered Naxal cadres.

**US-IRAN-HORMUZ:** The US military struck Iranian rocket launchers on the Strait of Hormuz, a US official said today, in the first military action in a month. Semiofficial news outlets in Iran reported sounds of explosions near Larak island in the Strait of Hormuz. Iran's Revolutionary Guards said a US attack on Larak island today killed and wounded several Iranian fighters and civilians, and vowed to respond and punish those responsible.

**CID ARRESTS-JSSC CGL EXAM:** The Crime Investigation Department (CID) of Jharkhand police detained one person in connection with the alleged Jharkhand Staff Selection Commission Combined Graduate Level (JSSC CGL) examination irregularities case. According to the CID, the detained accused has been identified as Sameer Kumar, son of the late Pradeep Kumar, who is a resident of Giridih district.

**ICC CRICKET SRI LANKA:** The International Cricket Council (ICC) has taken away hosting rights of the inaugural edition of the Women’s Champions Trophy to be held in 2027 from Sri Lanka due to government interference in the administration of Sri Lanka Cricket. According to a report, Sri Lanka was set to host the first-ever edition of the women's tournament featuring six teams including the hosts. But the decision could impact their participation as well.

**WOMEN'S CRICKET:** In Women’s Cricket, India began their T20 Asia Cup 2026 campaign in dominant fashion, beating Thailand by 94 runs in Dubai last night. After posting 159 for the loss of nine wickets in the stipulated 20 overs, India bowled Thailand out for just 65 in 15.3 overs.